**Sakshi**

# ఏపీపీఎస్సీ కార్యాలయం ఎదుట నిరుద్యోగుల ధర్నా

హైదరాబాద్: ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని వందలాది మంది నిరుద్యోగులు మంగళవారం హైదరాబాద్‌లోని ఏపీపీఎస్సీ కార్యాలయాన్ని ముట్టడించారు. ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్, పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ తదితర పోస్టులను గ్రూప్ 2 నుంచి తొలగించడం అశాస్త్రీయమని వారు ధ్వజమెత్తారు. ఈ ధర్నాలో టీడీపీ ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగ సంఘాల ఒత్తిడికి తలొగ్గి డైరెక్ట్ రిక్రూట్‌మెంటు పోస్టులను తాత్కాలిక పదోన్నతులపై భర్తీ చేస్తున్నారని ఆరోపించారు. ఏపీపీఎస్సీ ఇప్పటికైనా మొత్తం పోస్టులను నోటిఫై చేసి, ఖాళీలను భర్తీ చేయాలని కోరారు.



ఏపీపీఎస్సీ కార్యాలయం ఎదుట నిరుద్యోగుల ధర్నా, చిత్రంలో ఆర్.కష్ణయ్య